

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com

మిగిలింది వారమే..

- సమీపిస్తున్న ఎన్నికల సమయం
- పోల్ మేనేజ్‌మెంట్‌పై పార్టీల నజర్
- గెలుపే లక్ష్యంగా ఉల్లంఘనులు
- ఏరులై పారుతున్న మద్యం.. నగదు

పోలింగ్ సమయం సమీపిస్తోంది. ఇంకా వారం రోజులే ఉండటంతో అన్ని పార్టీలు వారి అభ్యర్థులను అలర్ట్ చేశాయి. నిత్యం అభ్యర్థులు నియోజవర్గ ఇన్‌చార్జిలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. ఇప్పటి ఆయా పార్టీలు వారు స్వయంగా చేపించిన సర్వేల ఆధారంగా ఎత్తుగడలతో ముందుకు వెళ్తున్నారు. అంతేకాకుండా పోల్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేంగా ఫోకల్ పెట్టిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలో, ఇతర పార్టీలు ప్రతి నియోజకవర్గంలో గ్రామాలు, వార్డుల వారీగా ఓటర్ల లిస్టు తయారు చేసుకున్నారు. దీని ఆధారంగా కచ్చితంగా పడే ఓట్లతోపాటు, మిగతా వారని ప్రసన్నం చేసుకుంనేందుకు వారి వారి శక్తియుక్తులు ప్రదర్శిస్తూ ప్రలోభాలకు గురిచేస్తున్నట్టు తెలుస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్న పంచభూతాలపై ప్రత్యేక కథనం..

నవతెలంగాణ - సిరిసిల్ల

వివరాలు 2 లో...





హుజురాబాద్ అభివృద్ధి బాధ్యత నాదే

- పీవీ జిల్లాగా ఏర్పాటు చేస్తాం
- జమ్మికుంట సభలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ - జమ్మికుంట : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, హుజురాబాద్ అభివృద్ధి బాధ్యత తనదే అని.. అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబును గెలిపిస్తే పీవీ జిల్లా ఏర్పాటు బాధ్యతను తీసుకుంటారని, చంపుకుంటారో సాదుకుంటారో అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. హుజూరాబాద్ గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని, తనతో పాటు కోదండరాం, బల్మూరు వెంకట్ వచ్చారని చెప్పారు. ఈటల రాజేందర్ ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత తట్టెడు మట్టి కూడా పోయలేదని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నుండి నయా పైసా తీసుకురాలేని అసమర్థ నాయకుడని ఈటలను విమర్శించారు. నమ్మి నానపోస్తే పుచ్చి బుర్రలు

మిగతా 2లో...



జాగ్రత్తగా ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ చేపట్టాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

3లో...

ప్రజావ్యతిరేక, మతతత్వ బీజేపీని ఓడించండి

- ప్రజాస్వామ్యాన్ని కాపాడండి
- వేములవాడ నియోజకవర్గ ప్రజలకు సీపీఐ(ఎం) పిలుపు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మూషం రమేష్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

నవతెలంగాణ - వేములవాడ : ప్రజావ్యతిరేక విధానాలు, అవలంభిస్తున్న మతతత్వ బీజేపీని ఓడించండి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అని వేములవాడ నియోజకవర్గ ప్రజలకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మూషం రమేష్ పిలుపునిచ్చారు. గురువారం వేములవాడ సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గం ప్రజలు ప్రజా వ్యతిరేక విధానాలు పాల్పడుతున్న మతతత్వ బీజేపీ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజలను మోసం చేసే విధంగా ఉన్నది. బీజేపీ పాలిత ప్రాంతాల్లో రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా తెలంగాణలోని మాత్రమే రూ.3,100 క్వింటాల్‌కు ఇస్తామని, గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గిస్తామని, దొడ్డు రకం వడ్లను కొనుగోలు చేస్తామని అబద్ధపు ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేయాలని చూస్తుందని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ ధరలు పెంచుకుంటూ సామాన్య ప్రజలపై ధరల భారం పెడుతూ బడా కార్పొరేట్ బాబులకు పెట్టుబడిదారులకు లాభం చేస్తూ ఇప్పుడు ఎన్నికల సందర్భంగా ధరలను తగ్గిస్తామని పంటకు గిట్టుబాటు ధర ఇస్తామని దొడ్డు రకం వడ్లను కొంటామని ఎన్నికల లబ్ధి పొందడానికి ఇలాంటి హామీలను ప్రకటిస్తున్నారన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి 700మంది రైతులను బలి తీసుకున్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసి ప్రభుత్వ సంస్థలను, ప్రైవేటుపరం చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఎన్నికల అప్పుడు ప్రజలను మతం పేరుతో కులం పేరుతో అబద్ధాల పథకాలతో అధికారంలోకి రావాలని చూస్తున్నదన్నారు. బీజేపీ విధానాన్ని ప్రజలు గ్రహించి వేములవాడ నియోజకవర్గ ప్రజలు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, ఎర్రవెల్లి నాగరాజ్, ముక్తి కాంతా అశోక్, మల్లారపు ప్రశాంత్, గురజాల శ్రీధర్, ఒగ్గు గణేష్ పాల్గొన్నారు.

హుజురాబాద్ అభివృద్ధి బాధ్యత నాదే

(మొదటి పేజీ తరువాయి)

అయినట్లు 2018 ఎన్నికల్లో పాడి కౌశిక్‌రెడ్డికి పార్టీ టికెట్ ఇస్తే ఎమ్మెల్సీ పదవి, కమీషన్‌ల కోసం పార్టీకి ద్రోహం చేశాడని విమర్శించారు. కౌశిక్‌రెడ్డిని గెలిపిస్తే రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి చేస్తానని బూటకపు మాటలు చెబుతున్నాడని, ఇప్పుడు అధికారంలో ఉన్నది వాళ్లే కదా ఎందుకు చేయలేదని విమర్శించారు. కౌశిక్‌రెడ్డి ఈ ప్రాంత రైతులను ఆదుకోలేదని ఆరోపించారు. ఈటల రాజేందర్‌ను, పాడి కౌశిక్‌రెడ్డిని మీరు చూశారని, ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలన్నారు. సభలో హుజురాబాద్ అభ్యర్థి వొడితల ప్రణవ్‌బాబు, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం, వొడితల పద్మశ్రీ, పీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి, వెంకన్న, సమ్మిరెడ్డి, సాయిని రవి, దాసరి భూమయ్య, సజ్జు, ఇమ్రాన్, రేణుక, పొన్నగంటి మల్లయ్య, తదితరులు ఉన్నారు.

నాకున్నది ఒక్కడే కొడుకు మీకు అప్పజెప్తున్నా..
- వొడితల ప్రణవ్ తల్లి పద్మశ్రీ

సభలో ప్రణవ్ తల్లి వొడితల పద్మశ్రీ మాట్లాడారు. నాకున్నది ఒక్కడే కొడుకు అన్ని బుద్ధులు నేర్పి ఈ నెల 30వ తేదీ వరకు మీకు అప్పజెప్తున్నా గెలిపించాలని ప్రజలను కోరారు. డిసెంబర్ మూడో తారీకు నుండి నియోజకవర్గాన్ని ప్రణవ్‌కు వదిలేయండి అభివృద్ధి చేస్తాడని తెలిపారు.

ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టి..
ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి



నవ తెలంగాణ-జగిత్యాల : ఎన్నికల్లో రాజకీయ నాయకులు చూపే డబ్బుకు ఆశపడితే, మరో ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమని జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాదీజ్ఞాసీ సత్యనారాయణ గోల అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా-పోటీచేసే అభ్యర్థుల నైతికవర్తన, అర్హతను చూసి ఎన్నుకోవాలని సూచించారు. పట్టణం లోని మార్కెట్‌లో 'ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి - ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి' ఓటు అమ్ముకుంటే బతికున్న శవంతో సమానం పోస్టర్లను మార్కెట్ వ్యాపారులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని ప్రశ్నిస్తూ, నిలువ రిస్తూ జైభారత్ గత పదిహేనేళ్లుగా జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ ద్వారా విస్తతమైన ప్రచారాన్ని నిర్వహిస్తోందని అన్నారు.

మిగిలింది వారమే..

- సమీపిస్తున్న ఎన్నికల సమయం
- పోల్ మేనేజ్‌మెంట్‌పై పార్టీల నజర్
- గెలుపే లక్ష్యంగా ఉల్లంఘనులు
- ఏరులై పారుతున్న మద్యం.. నగదు

నవతెలంగాణ - సిరిసిల్ల :


పోలింగ్ సమయం సమీపిస్తోంది. ఇంకా వారం రోజులే ఉండటంతో అన్ని పార్టీలు వారి అభ్యర్థులను అలర్ట్ చేశాయి. నిత్యం అభ్యర్థులు నియోజవర్గ ఇన్‌చార్జిలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. ఇప్పటి ఆయా పార్టీలు వారు స్వయంగా చేపించిన సర్వేల ఆధారంగా ఎత్తుగడలతో ముందుకు వెళ్తున్నారు. అంతేకాకుండా పోల్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేంగా ఫోకల్ పెట్టిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలో, ఇతర పార్టీలు ప్రతి నియోజకవర్గంలో గ్రామాలు, వార్డుల వారీగా ఓటర్ల లిస్టు తయారు చేసుకున్నారు. దీని ఆధారంగా కచ్చితంగా పడే ఓట్లతోపాటు, మిగతా వారని ప్రసన్నం చేసుకునేందుకు వారి వారి శక్తియుక్తులు ప్రదర్శిస్తూ ప్రలోభాలకు గురిచేస్తున్నట్టు తెలుస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్న పంచభూతాలపై ప్రత్యేక కథనం..

హామీల ఎరలు..

ఎన్నికల్లో గెలిస్తే మీ సామాజిక వర్గానికి సంఘభవనాలు కట్టిస్తామని, మీ ఊరికి ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ఇస్తామని రకరకాల హామీలు ఇస్తూ ఓటర్లను ప్రభావితం చేసేందుకు నేతలు యథాశక్తిగా ప్రయత్నిస్తున్నారు. నిజానికి ఎన్నికల్లో హామీలు ఇవ్వడం తర్వాత మర్చిపోవడం సాధారణమే అయినా ఈసారి మాత్రం అభ్యర్థుల క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ హామీలు గుప్పిస్తున్నారు.

మద్యంతోనే స్వాంతన...

ఎన్నికల్లో మద్యం ప్రధాన ఇంధనంగా మారింది. ప్రచారంలో అలసి సొలసిన నేతలకు కార్యకర్తలకు మందుతోనే స్వాంతన లభిస్తుందని భావిస్తున్నారు ఎన్నికలవేళ బీరు లిక్కర్ బ్రాందీ విస్కీ కల్లు పంపిణీ చేసి ఓటర్లను ఇప్పటికే మత్తులో ముంచేస్తుండగా, ఎన్నికలు మరికొద్ది రోజులు మాత్రమే ఉండడంతో ఓటర్లను మరింత చేరువ అయ్యేందుకు అన్ని పార్టీల నేతలు సిద్ధమయ్యారు. ఇప్పటికే మందు విక్రయాలు బాగా పెరిగి ద్వితీయ శ్రేణి నాయకులు మత్తులో తూగుతున్నారు. ఈసారి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బెల్టు షాపులకు తాళాలు పడ్డాయి. కానీ దొంగచాటుగా అమ్మకాలు సాగుతూనే ఉన్నాయి. మద్యం దుకాణాలు మూసివేసే ముందే మద్యం అమ్మకాలు జోరందుకున్నాయి. లక్షల రూపాయల మద్యం గ్రామాలకు తరలుతోంది.



ముంచెత్తుతున్న డబ్బు...

రాజకీయాలంటే ప్రజాసేవ అనే ధోరణి మారిపోయి లాభసాటి వ్యాపారంలా పరిణమించాయి. ఎంత వెచ్చించాం.. ఎంత సంపాదించామనే వ్యాపార లక్షణం కనిపిస్తున్నది. దీంతో కాసులు ఉన్నవారికి టికెట్ ఇస్తామన్నట్లు అన్ని పార్టీలు ఎన్నికల్లో ఎంత మొత్తంలో వెచ్చిస్తారంటూ ఆశావాహుల్ని బహిరంగంగానే ప్రశ్నించారు. ఒక్కో అభ్యర్థి రెండు నుంచి ఐదు కోట్ల వరకు వెచ్చించేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ లెక్కన ముగ్గురు నలుగురు అభ్యర్థులు బరిలో ఉంటే రెండు నుంచి రూ.10కోట్ల వరకు వెచ్చించే అవకాశం ఉంది. అంటే ఎంత ధన ప్రవాహం ఎన్నికల్లో ఖర్చు అవుతోందో స్పష్టం అవుతుంది

పనులిస్తామని హామీ...

అందుబాటులో ఉంది అనుయాయులకు పనులు ఇస్తామని కాంట్రాక్టులు ఇప్పించి కాసులు దోచిపెడతామంటూ నేతలు హామీలుస్తూ ద్వితీయ స్థాయి కేడర్ను రూపొందించుకుంటున్నారు. ఎన్నికల్లో గెలిస్తే చాలు మీ అందరికీ నేనున్నానంటూ రెండో శ్రేణి నేతల్ని గుప్పిట పెట్టుకుంటున్నారు. వారి ద్వారా క్షేత్రస్థాయిలో ఓట్లను కొల్లగొట్టేందుకు సిద్ధమవుతున్నారు. అప్పుడు సెల్ ఫోన్లు కొనిస్తూ ద్విచక్ర వాహనాలు సమకూర్చుతూ ఎన్నికల ప్రచారానికి యువతరాన్ని వినియోగించుకుంటున్నారు. నేను గెలిస్తే భవిష్యత్తు ఉంటుందంటూ ఆశలు రేపుతూ హామీలు ఇస్తూ ఎన్నికల కాలాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

తాయిలాలు ఎందరికో...

వివిధ రకాల కుల సంఘాలకు వృత్తి సంఘాలకు యువజన సంఘాలకు తాయిలాలు ఇవ్వడంతోపాటు హామీల ప్రమాణాలతో ఎన్నికలపై దృష్టి పెట్టారు. సామాజిక భద్రత కల్పిస్తామని హామీలుస్తున్నారు. యువజన సంఘాలకు క్రికెట్ కిట్లు ఇస్తూ జిమ్‌ను ఏర్పాటు చేస్తామని ఆశ చూపడం విశేషం విహారయాత్రలకు తీసుకెళ్తామని చెబుతున్నారు. మరోవైపు ఇవి కాకుండా లోపాయికారి ఒప్పందాలు, తెరచాటు రాజకీయాలతో గెలుపే లక్ష్యంగా రాజకీయ నేతలు ముందుకు సాగుతున్నారు. సెల్ఫోన్ ఎస్ఎంఎస్లు, టీవీల్లో ప్రచారం, జోరుగా సాగుతోంది. ఇక కొన్ని పార్టీలు అయితే సినీ తారలను నమ్ముకొని ముందుకెళ్తున్నాయి. ఏది ఏమైనా ఈసారి ఎన్నికల్లో ఈ పంచభూతాలు ఎన్నికల్లో అవహించి ఓటర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

జాగ్రత్తగా ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ చేపట్టాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

నవతెలంగాణ - సిరిసిల్ల : కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. గురువారం సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈవీఎంలపై సీరియల్ నంబర్లు, అభ్యర్థుల పేర్లు, వారికి



ఈవీఎంల పనితీరును పరిశీలిస్తున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

కేటాయించిన చిహ్నాల ఏర్పాటు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి, ఈవీఎంల పనితీరు పరిశీలించి రెండోవిడత ర్యాండమైజేషన్‌లో కేటాయించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల నంబర్లను కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్ ప్యాట్‌లని ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించే ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం స్ట్రాంగ్‌రూమ్ నిర్వహణ తదితర అంశాల గురించి ఆర్ఓలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట సిరిసిల్ల, వేములవాడ రిటర్నింగ్ అధికారులు ఆనంద్ కుమార్ మధు సూదన్‌లు ఉన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ - చందుర్తి : అనారోగ్యం కారణంగా వ్యక్తి ఉరేసుకున్న ఘటన చందుర్తి మండలంలో గురువారం చేటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం అనంతపల్లి గ్రామానికి చెందిన బైరిబాబు(50) అనారోగ్య కారణాలతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాడుతో ఉరేసుకున్నాడు. మృతుడికి భార్య లత, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని పోస్ట్‌మార్టం కోసం సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ సెంటర్

24నుంచి 28వ తేదీ వరకూ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి



నవతెలంగాణ - సిరిసిల్ల : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల విధుల్లో ఉండి ఇది వరకే ఫారం-12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న సిబ్బందికి ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. జిల్లా కలెక్టర్ గురువారం మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉండి ఇప్పటి వరకూ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోని సిబ్బంది ఈ నెల 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకూ సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ సెంటర్‌లో కార్యాలయాల పని వేళల్లో పోస్టల్ బ్యాలెట్‌ను సిబ్బంది వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కోరారు.

కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా కటకం మృత్యుంజయం



నవతెలంగాణ - సిరిసిల్ల : కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయంను నియమిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. సంజయ్ విచార్ మంచ్ పార్టీ నుంచి కరీంనగర్ నియోజకవర్గ శాసన సభ్యుడిగా గెలుపొందిన కటకం మత్యుంజయం తదుపరి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో ఆయన ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా పనిచేశారు. ఆ సమయంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఆరుగురు కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులను గెలిపించుకున్నారు. తదుపరి టీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ ఏర్పాటు చేయగా ఆ సమయంలో కేసీఆర్‌తో మత్యుంజయంకు ఉన్న స్నేహ సంబంధంతో టీఆర్ఎస్ పార్టీలో మృత్యుంజయం చేరారు. దాంట్లో ఆయన ఇమడలేక తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చారు. రెండోసారి కూడా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా ఆయన పనిచేశారు. కొద్ది రోజుల తర్వాత పార్టీలో కొన్ని విభేదాలు రావడంతో మృత్యుంజయం.. బీజేపీలో చేరారు. ఆ పార్టీలో రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన బండి సంజయ్‌తో కలిసి మృత్యుంజయం పనిచేశాడు. బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్ష పదవిని తొలగించడంతో మృత్యుంజయం కూడా బీజేపీ పార్టీని వీడీ ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్‌లో చేరాడు. దాంట్లో కొన్ని విభేదాలు రావడంతో పార్టీలన్నీ తిరిగిన మృత్యుంజయం తన సొంత గూటి అయిన కాంగ్రెస్ పార్టీలో ఇటీవల చేరారు. ఆయనకు రాష్ట్ర అధినాయకత్వం రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించి అతనికి గౌరవం కల్పించింది.

తండ్రి లేడని బెంగతో కొడుకు మృతి

- దిక్కుతోచని స్థితిలో కుటుంబం
- కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



మృతుడు లింగమూర్తి

నవతెలంగాణ - వీర్నపల్లి :
వీర్నపల్లి మండలం భూక్య తండా గ్రామంలో భూక్య శంకర్ మూడు రోజుల క్రితం తన వ్యవసాయ పొలం వద్ద అప్పుల బాధతో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. తండ్రి చనిపోయాడని కొడుకు లింగమూర్తి 36ఏండ్ల తీవ్ర మానసిక ఒత్తిడికిలోనై గురువారం రోజు తండ్రి లేని లోటు నేను భరించలేనని మానసిక ఒత్తిడితో ఉదయం ఒక్కసారిగా కుప్పకూలి హఠాత్ మృతి చెందారు. లింగమూర్తికి కూతురు అశ్విత(12), కొడుకు వంశి(8) ఉన్నారు. అటు తండ్రి ఇటు కొడుకు ఇంటికి పెద్ద దిక్కు అయిన తండ్రి కొడుకులను కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని స్థానికులు తండా వాసులు కోరుతున్నారు.

ఓట్లడిగే నాయకులను నిలదీయాలి

పౌరహక్కుల సంఘం



నవతెలంగాణ - సిరిసిల్ల : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓట్లు అడిగేందుకు వచ్చిన నాయకులను ప్రజలు తమ హక్కులు, హామీలపై నిలదీయాలని పౌర హక్కుల సంఘం నేతలు పిలుపునిచ్చారు. గురువారం సిరిసిల్లలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సంఘం ఆధ్వర్యంలో తమ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి మాట్లాడుతూ ప్రజలు తమ ఆకాంక్షలకు విరుద్ధంగా నియంతృత్వం, నిర్బంధ విధానాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న బీఆర్ ఎస్‌కు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పౌర హక్కుల సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు నార వినోద్ . సహాయ కార్యదర్శి గడ్డం సంజీవ్ కుమార్ , విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, దళిత లిబరేషన్ ఫ్రంట్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్ , ప్రజా సంఘాల నాయకులు మేకల కమలాకర్, దర్శనం కిషన్ తదితరులు పాల్గొన్నారు.

బైండోవర్ నిబంధనలు ఉల్లంఘన

ఇద్దరికి జరిమానా

నవతెలంగాణ - సిరిసిల్ల : ఇల్లంతకుంట మండలం కందికట్కూరు గ్రామానికి చెందిన రంగు శ్రీనివాస్, అనంతారం గ్రామానికి చెందిన తీగల కనకయ్యలకు ఒక్కొక్కరికి బైండోవర్‌లో సూచించిన జరిమానా ప్రకారం రూ.30వేలు జరిమానా విధించినట్టు సిరిసిల్ల డీఎస్పీ ఉదయ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ ఉదయ్ రెడ్డి మాట్లాడుతూ.. ఇల్లంతకుంట మండలం కందికట్కూరు గ్రామానికి చెందిన రంగు శ్రీనివాస్, అనంతారం గ్రామానికి చెందిన తీగల కనుకయ్య నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్ముతున్నారని రెండు నెలల క్రితం రాబోవు ఎలక్షన్‌లను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా వారిద్దరిని ఇల్లంతకుంట తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని, ఆ నిబందనలు ఉల్లంఘించగా రూ.30వేలు జరిమానా విధించినట్టు తెలిపారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో గల నేర చరిత్ర, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిని ముందస్తు బైండోవర్ చేసినట్టు తెలిపారు. ప్రతీ ఒక్కరు శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కోరారు.



డాక్టర్ సంజయ్ కుమార్‌ని భారీ మెజార్టీతో గెలిపించండి

బీఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంతెన మధు

నవతెలంగాణ-జగిత్యాల టౌన్ : డాక్టర్ సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంతెన మధు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్ రెడ్డి 40 సంవత్సరాలు పరిపాలించి జగిత్యాలకు ఏం చేయలేదని విమర్శించారు. సిరిసిల్ల సిద్దిపేట స్థాయిలో, గజ్వేల్ స్థాయిలో ఈ నియోజకవర్గాన్ని అభివద్ధి చేస్తున్నటువంటి డాక్టర్ సంజయ్ కుమార్ గురించి హేళన చేస్తు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి సంజయ్‌కుమార్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు ఆరీఫ్, జేఏసీ నాయకులు రాజశేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - రుద్రంగి : రుద్రంగి మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షులు కాదాసు మహేందర్ ఆధ్వర్యంలో బహుజన రథ సారధి తెలంగాణకు కాబోయే ముఖ్య మంత్రి సిర్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 56వ జన్మదిన వేడుకలను పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రుద్రంగి మండల ఇన్‌చార్జి, జిల్లా ఈసీ సభ్యులు కట్కూరి శంకర్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ పదవిని వదిలి ప్రజా సేవ చేయాలని బీఎస్పీలో చేరారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కోశాధికారి సుంచు అనిల్ కుమార్, జిల్లా ఈసీ సభ్యులు కట్కూరి రమేష్ ఉన్నారు.

పట్టణంలో బీఆర్ఎస్ ప్రచారం



నవ తెలంగాణ-జగిత్యాల టౌన్
జగిత్యాల పట్టణ అంగడిబజార్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల శాసనసభ్యుడు డాక్టర్ సంజయ్ కుమార్ అంగట్లో తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 1.60లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. రాష్ట్రంలో నూతనంగా 1001గురుకులాలను కొత్తగా ఏర్పాటు చేశామని, గురుకులాల్లో 6.50లక్షల మంది పేద మధ్య తరగతికి చెందిన విద్యార్థులకు ప్రభు త్వం ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో విద్య అందిస్తున్నామని తెలిపారు. బీజేపీ పక్కా బీసీ వ్యతిరేకపార్టీ అని, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని మండల్ కమిషన్ సిఫార్సులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర బీజేపీదేని, నేడు బీసీ ముఖ్యమంత్రి పేరుతో ప్రచారంకు దిగుతు న్నారన్నారు. చాలా ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్న జీవన్‌రెడ్డి అభివృద్ధి నిరోధకునిగా మారాడని విమర్శించారు. జగిత్యాల పట్టణ డీజిల్ ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆరుముళ్ళ శ్రీనివాస్ బీఆర్ఎస్‌లో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్, ఎఫ్ఎసీఎస్ డైరెక్టర్ ఆరుముల్ల పవన్, పట్టణ పార్టీ కార్యదర్శి ప్రశాంత రావులు పాల్గొన్నారు.

జగిత్యాల అభివృద్ధికి సంజయ్‌ను గెలిపించండి

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ



డాక్టర్ సంజయ్ కుమార్ గెలుపు కోసం ఎమ్మెల్సీ ఎల్.రమణ ప్రచారం

నవతెలంగాణ-సారంగాపూర్
జగిత్యాల ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుపై ఓటేసి డాక్టర్ సంజయ్ కుమార్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం సారంగాపూర్ మండ లంలోని రేపుపెల్లి గ్రామంలో ఆయన డాక్టర్ సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి పలు కులసంఘాలతో సమావేశమై సంజయ్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట సారంగాపూర్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుర్రాల రాజేందర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు మేడిపల్లి మనోహర్ రెడ్డిలు పాల్గొన్నారు.

గడప గడపకు బీఆర్ఎస్ ప్రచారం



చల్మెడకు మద్దతుగా ప్రచారం

నవ తెలంగాణ-కథలాపూర్
మండలంలోని భూషన్ రావు పేట్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహ రావుకి మద్దతుగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, చల్మెడ లక్ష్మీ నరసింహరావు కూతురు నివేదిత గడప గడపకు తిరుగుతూ మహిళలకు, బొట్టు పెట్టుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూషన్ రావు పేట్ గ్రామ ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాడిలా గంగాప్రసాద్‌లు పాల్గొన్నారు.

ఓటరు అవగాహన కార్యక్రమం



ఓటుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

నవ తెలంగాణ-జగిత్యాల
జగిత్యాల పట్టణంలో స్వీప్ ఆధ్వర్యంలో మెప్మా మహిళలకు, బీఎల్‌వోలకు సిబ్బందికి ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ యాస్మిన్ బాషా సూచనలతో జిల్లా స్వీప్ అధికారి కె. లక్ష్మీనారాయణ నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా స్వీప్ అధికారి కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు కీలకమైందని, అర్హులైన వారందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా మెప్మా మహిళలు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు.

కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలి

ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్



మాట్లాడుతున్న సంజయ్

నవతెలంగాణ-మల్లాపూర్:
స్థానికంగా ప్రజల్లో ఉండి ప్రజాసేవ చేసే నాయకులనే ప్రజలు గెలిపించాలని బీఆర్ఎస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో రోడ్ షో కార్యక్రమాల్లో పాల్గొని ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లోకి వచ్చి కాంగ్రెస్, బీజేపీ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ప్రజలు ఎవరు అలాంటి వారిని నమ్మి మోసపోవద్దన్నారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలు ఆదుకున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలతో ప్రజలు, రైతులు తల్లడిల్లిపోయారన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ సరోజన, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు మల్లయ్య, పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

రాష్ట్ర మంత్రి,బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ- పెగడపల్లి:
60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒరిగిందేమీ లేదని బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర మంత్రి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పెగడపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల్లో కొప్పుల ఈశ్వర్ ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. పలు పార్టీల నాయ కులు, కొప్పుల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటేస్తే పదవులు మాత్రమే దక్కించుకుంటారు తప్ప సంక్షేమ పథకాలు ఏమి ఉండవన్నారు. అదే బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే సంక్షేమ పథకాలు ప్రజల ముందుకు చేరుతాయ న్నారు.కాంగ్రెస్‌కు తిరిగి ఓటేస్తే కరెంటు కష్టాలు తప్పవని ధర్మపురి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన తనను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్‌రావు, ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లోకనిర్మల మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ -ఎండపల్లి
నాలుగు సార్లు ఓడిపోయినా అలుపెరగకుండా ప్రజా సమస్యలపై పోరాడుతున్నానని కాంగ్రెస్ పార్టీ ధర్మపురి అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. గురువారం ఎండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు.అనేక సార్లు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయానని చివరి సారిగా ఓటు వేసి నన్ను గెలిపించినా... ఓడించినా... సాదుకున్నా... చంపుకున్నా మీ చేతుల్లో ఉందని ఓటర్ల చేతిల్లోనే ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎండపల్లి మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ అధికార ప్రతినిధి గాజుల విజయ్ గౌడ్, రాజారాంపల్లి గ్రామ సర్పంచ్ గెల్లు చంద్ర శేఖర్ యాదవ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్,పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణారావు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న కృష్ణారావు

నవతెలంగాణ-మల్లాపూర్:
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. గురువారం మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో బీజేపీ బీఆర్ఎస్ పార్టీలకు రాజీనామా చేసి సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం జువ్వాడి నర్సింగారావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సర్పంచ్ కడకుంట్ల సాయి, మెట్‌పల్లి మాజీ సర్పంచ్ పూదరి నర్సాగౌడ్‌లు పాల్గొన్నారు.

సంజయ్ గెలుపుకోసం పాదయాత్ర

నవ తెలంగాణ-జగిత్యాల టౌన్
బంగారు తెలంగాణే లక్ష్యంగా పని చేస్తున్న సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని, జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న డా.సంజయ్ కుమార్ గెలుపు కోసం జగిత్యాల రూరల్ మండల అనంతారం గ్రామం నుంచి ఎదుల శేకర్ తిరుమల తిరుపతి వరకు పాదయాత్రగా మొదలు పెట్టారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు



నవతెలంగాణ-రాయికల్
మండలంలోని ఉప్పుమడుగు అటవీ ప్రాంతంలో అక్రమంగా నిల్వ ఉంచిన 900ల లీటర్ల బెల్లపు పానకం,20లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని, బెల్లపు పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఉప్పుమడుగు శివారులో తనిఖీలు నిర్వహిస్తుండగా కుంచపు మహేష్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న 15 లీటర్ల నాటు సారాను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఎండపల్లి
ఎనగందుల విద్యాసాగర్ గురువారం ఉమ్మడి వెల్గటూర్ మండలం మాజీ జడ్పీటీసీ సభ్యురాలు వ్యాల్ల అనిత దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యుడు కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజ కవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కొప్పుల ఈశ్వర్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సింహా చలం జగన్,సర్పంచ్ మారం జలంధర్ రెడ్డిలు ఉన్నారు.

ఎన్నికల నియామావళి ఉల్లంఘనలపై

కఠినంగా వ్యవహరించాలి

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



సమావేశానికి హాజరైన పోలీసులు

నవ తెలంగాణ-జగిత్యాల టౌన్
ఎన్నికల నియామావళిని ఎవరూ ఉల్లంఘించిన కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. గురువారం పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహించవలసిన విధులపై పోలీస్ అధికారులతో ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ సమావేశాన్ని నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ చాల కీలకమైనదని, ఆ ఎన్నికల ప్రక్రియ శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరూ సమిష్టిగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల సందర్భంగా పోలింగ్ రోజూ, పోలింగ్ ముందు రోజు, విధుల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా వ్యతిరేఖ చర్యలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు.ఈ సమావే శంలో అడిషనల్ ఎస్పీ భీంరావ్, డీఎస్పీలు రవీంద్ర కుమార్, వెంకటస్వామి, రవీంద్ర రెడ్డి, రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ
5
పెద్దపల్లి
శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com

40ఏండ్ల మీ కలలను సాకారం చేసిన చరిత్ర నాదే

▸ ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-మంథని

40ఏండ్ల మీ కలలను సాకారం చేసిన చరిత్ర నాదేనని, ఎన్నో ఏండ్లుగా ఎదురుచూసిన అనేక అభివృద్ధి పనులను నాలుగేండ్లలో చేసి చూపించానని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మంథని మండలం విలోచవరం, పోతారం, ఉప్పట్ల గ్రామాల్లో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పాలకులు ప్రజల కష్టాలు, కన్నీళ్లు పట్టించుకోలేదన్నారు. అయితే తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేశానన్నారు. ఎస్సీ, బీసీలు ఎదిగితే ఓర్వలేని వాళ్లు ప్రజలకు ఏం మంచిచేస్తారని ఆయన ప్రశ్నించారు. నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే



మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

గొల్లపల్లి నుంచి ముకునూరు వరకు అభివృద్ధి పనులు చేయని గ్రామం లేదని, నా సాయం అందని కుటుంబం లేదన్నారు. పోతారం, విలోచవరం, ఉప్పట్లలాంటి గ్రామాల ప్రజలు అనేక ఏండ్లు గంగ రోడ్డు కోసం ఎదురుచూశారని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఈ ఊర్లకు గంగ రోడ్డు వేయించానని, గ్రామాల్లో బురదరోడ్డు లేకుండా సీసీ రోడ్లు వేయించానని గుర్తు చేశారు. పెద్దంపేట వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేసి ఆడబిడ్డల కాన్పు కష్టాలు తీర్చానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమం కోసం అనేక అభివృద్ధి, పనులతో పాటు గొప్ప పథకాలు అమలు చేస్తున్నారని, తొమ్మిదేండ్లలో అమలు చేస్తున్న పథకాలతో పాటు కొత్తగా అమలు చేసే పథకాలు, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చేసే సేవలను చెప్తున్నానని అన్నారు. ఎమ్మెల్యేగా ఎంతోమంది బీద ఆడబిడ్డల పెళ్లిళ్ళు, పేద విద్యార్థులకు చదువులు, ఆస్పత్రుల్లో వైద్యం చేయించానని గుర్తు చేశారు. ప్రతి ఏటా పేదింటి ఆడబిడ్డలకు ట్రస్టు ద్వారా పెళ్లిళ్లు, పేద విద్యార్థులకు హైదరాబాద్‌లో రెండు హస్టల్‌లు ఏర్పాటు చేసి రూపాయి ఖర్చు లేకుండా ఉన్నత చదువులు చదివించే బాధ్యత తనదేన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

నవతెలంగాణ-గోదావరిఖని:



కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న పెద్దపల్లి ఎంపీ

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మార్కండేయ యైటింక్లైన్ కాలనీ అధ్యక్షుడు వెలిసోజు రమణా చారి అధ్యక్షతన యైటింక్లైన్ కాలనీ పట్టణ అధ్యక్షుడు మేడి సదయ్య టెంట్ హౌజ్ యూనియన్ నాయకులు ఆడెపు శ్రీనివాస్, నెతుల రాజయ్య, ఎండీ.జియావుద్దీన్, బుస్స నగేష్, బోర్లకుంట సాగర్, మల్లేష్, వంశీ, లింగమూర్తి, అదేవిధంగా బీజేపీ సీనియర్ నాయకులు తిప్పరవేని స్వరూప, సదానందంలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్యే చందర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

11వ గనిలో సోమారపు ప్రచారం

నవతెలంగాణ-గోదావరిఖని:



సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని జీడీకే11వ ఇంక్లైన్ రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ బాయి బాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి కార్మికులను కలుసుకుంటూ వజ్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట నాయకులు సోమారపు లావణ్య అరుణ్ కుమార్, ములుగురి వీరయ్య, పిడుగు కష్ణ, రవి నాయక్, జనగామ రాయలింగు, సురేష్ పటేల్, సునీల్ కుమార్, అరవింద్ యాదవ్, కిషోర్ రాకేష్, దేవి కష్ణ, యశ్వంత్, కార్తీక్, రాజేష్, నాయక్, అనిల్, నిఖిల్, తదితరులున్నారు.

కేసీఆర్ సభ ఏర్పాట్లు పరిశీలించిన చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:



ఏర్పాట్లను పరిశీలిస్తున్న రామగుండం ఎమ్మెల్యే

స్థానిక జవహరా లాల్ నెహ్రూ స్టేడియంలో శుక్రవారం జరగనున్న సీఎం కేసీఆర్ భరోసా ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ గురువారం పరిశీలించారు. 25న జరుగనున్న సభకు రామగుండం నియోజక వర్గంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టనున్న సీఎం కేసీఆర్‌కి రాబోయే ఎన్నికల్లో మద్దతుగా నిలిచి.. కారు గుర్తుకు ఓటేయాలని ఆయన కోరారు. ఆయన వెంట నగర రామగుండం ఎన్నికల ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కౌశిక హరి, మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు తదితరులున్నారు.

స్పెషల్ వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

నవతెలంగాణ-గోదావరిఖని:



ఎస్సీ, ఎస్టీ అండ్ మహిళా ఎంఎస్ఎంఈల కోసం స్పెషల్ వెండర్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం, సహా వెండర్ మీట్‌ను ఎన్టీపీసీ రామగుండం అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌లోని హెచ్‌వీపీ కాన్ఫరెన్స్ హాల్‌లో సీఅండ్ఎం డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఎన్టీపీసీ సీజీఎం కేదార్ రంజన్ పాండు, జీఎంలు, ఇతర సీనియర్ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కరీంనగర్‌లోని దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నుంచి శైలజ, ఎంఎస్ఎంఈ (డీఎఫ్‌వో) అసిస్టెంట్ డైరెక్టర్ హైదరాబాద్ ఎస్వీ.థశరథ్, ఎన్ఎస్ఐసీ బ్రాంచి మేనేజర్ కౌశిక్, డీజీఎం ఐటీ ఈవోసీ విక్రమ్ పాండే వర్చువల్ మోడ్ ద్వారా మీట్‌లో ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ స్పెషల్ వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా ఎస్సీ, ఎస్టీ, మహిళా ఎంఎస్ఎంఈఎస్‌ల భాగస్వామ్యాన్ని ఈ సందర్భంగా సీజీఎం కేదార్ రంజన్ పాండ్ అభినందించారు.

కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే తెలంగాణ పతనం ఖాయం

▸ రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి



మాట్లాడుతున్న కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:

కాంగ్రెస్ అవకాశం ఇస్తే తెలంగాణ పతనం ఖాయమని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణను మరింత అభివృద్ధి చేయడం కేసీఆర్‌తోనే సాధ్యమని చందర్ అన్నారు. గురువారం స్థానిక ఎన్టీపీసీ లేబర్ గెట్ వద్ద ఏర్పాటు చేసిన కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్య మంత్రి కేసీఆర్ కాంట్రాక్టు కార్మికులకు వెన్నుదన్నుగా నిలిచారని.. వారి సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కాంట్రాక్టు కార్మికులు ముందు భాగాన నిలిచి ఉద్యమాన్ని ఉధృతం చేశారని అన్నారు. గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా కార్మిక హక్కుల డిమాండ్ల కోసం ఎన్టీపీసీ యాజమాన్యంతో ఉద్యమించానని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. గతంలో ఎంతమంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ఏనాడు కూడా కార్మికుల సంక్షేమం కోసం ఆలోచన చేయలేదని అన్నారు. కార్మికుని బిడ్డగా కార్మిక సమస్యలు తెలిసిన వ్యక్తిగా అసెంబ్లీలో కార్మిక ఎదుర్కొంటున్న సమస్యలు మాట్లాడినట్టు ఆయన గుర్తు చేశారు. 55 ఏళ్ల కాంగ్రెస్ దుర్మార్గపు పాలనలో తినడానికి తిండి లేని పరిస్థితి ప్రజలు ఎదుర్కొన్నారన్నారు. కార్మిక ఇబ్బందులను ఏనాడు పట్టించుకోని నాయకులకు.. కార్మికులను ఓట్లను అడిగే అర్హత లేదని అన్నారు. ఎవరితో అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందో ప్రజలు కార్మికులు ఒక్కసారి ఆలోచన చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, నగర మేయర్ బంగి అనిల్ కుమార్, అంతర్గాం జడ్పీటీసీ ఆముల నారాయణ, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పోరేటర్లు ఎన్వీ రమణారెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి జనగామ కవిత సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి చేరికలు



కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-ముత్తారం:

ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన తీర్థాల స్వామి, అల్లం లక్ష్మిరాజ్యం, జాగరి పర్వతాలుతోపాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గురువారం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఓబీసీ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు బగ్గని మొగిలి, నాయకులు బగ్గని శ్రీనివాస్, వేల్పుల రమేష్, చింతం ఆంజనేయులు తదితరులున్నారు.

బక్కారావును పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మంథని:



ఆసుపత్రిలో సర్పంచ్ బక్కరావును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

గత మంగళవారం మహాముత్తారం మండలం మీనాజీ పేట కిషన్‌పూర్‌లో బీఆర్ఎస్ నాయకుల దాడిలో గాయపడిన ఓడేడు గ్రామ సర్పంచ్ బక్క రావు, అతని సతీమణి పద్మలను వరంగల్ అజారా హాస్పిటల్‌లో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. సంఘటనకు గల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఆదరించి... ఆశీర్వదించండి

▸ రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ



మాట్లాడుతున్న సోమారపు సత్యనారాయణ

నవతెలంగాణ-గోదావరిఖని:

ఆశయం, ఆలోచన ఉన్న నాయకుడినైన తనను ఆదరించి, ఆశీర్వదించాలని రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ ప్రజలను కోరారు. రామగుండం కార్పొరేషన్ 29వ డివిజన్ సీఎస్‌పీ కాలనీ, జీఎం కాలనీ, బాపూజీ నగర్‌లలో ఆయన గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మాజీ మేయర్ జాలి రాజమణి ఆధ్వర్యంలో బస్తీబాట కార్యక్రమంలో సత్యనారాయణ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గతంలో అధికారంలోకి రాకముందు ఇక్కడ అపరిశుభ్ర వాతావరణం ఉండేది కాదని, రోడ్స్ సరిగా లేకుండా, త్రాగడానికి మంచి నీరు సౌకర్యం లేకుండా ఉండేవన్నారు. డివిజన్ మొత్తం చీకటితో ఉండేదని, తాను ఎమ్మెల్యేగా గెలిచాక ఇక్కడ రోడ్లు, డ్రైనేజీ, 24 గంటల మంచినీటిని అందించానని అన్నారు. ఇక్కడ అభివృద్ధి జరిగింది అంటే కేవలం తాను చేసిన పనులు మాత్రమేనన్నారు. ఒకసారి ఓట్ వేసేముందు ఆలోచించాలి ఎవరు గెలిస్తే ఈ ప్రాంతంతో పాటు ఇక్కడ ఉన్న యువతి, యువకులకు, కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాలకు మంచి జరుగుతుందనేది ఆలోచించాలని అన్నారు. తాను గెలిచాక గంగమ్మ తల్లిని శుద్ధి చేసి స్వచ్ఛమైన మంచినీరు అందిస్తానని తెలిపారు. రామగుండాన్ని ఒక మంచి హెల్త్, స్టడీ హబ్‌గా తయారు చేస్తానని, ఇక్కడ చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ ఆర్థికంగా బలపడేలా, ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక ప్రాంతంగా తయారు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సోమారపు అరుణ్ లావణ్య, కుసుమ, మాజీ కార్పొరేటర్లు పిడుగు కష్ణ, కోదాటి ప్రవీణ్, వడ్లూరి రవి, రవి నాయక్, కిషన్ రావు, వీరన్న, పత్తి సంజీవ్, సుభాష్, నారాయణ రెడ్డి, బిక్షపతి, కిషోర్, సురేష్, రాకేష్, వాసు, శ్యామ్‌రాజ్, రవి, నిఖిల్, యశ్వంత్, ప్రకాష్, కార్తీక్, వరుణ్, సంపత్, రాజు తదితరులున్నారు.

ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఐసీటీసీ కౌన్సిలర్ సత్యానందం

నవతెలంగాణ-మంథని:

ప్రాణాంతకమైన ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసీటీసీ కౌన్సిలర్ సత్యానందం అన్నారు. గురువారం మంథని ప్రభుత్వ బాలికల కళాశాలలో విద్యార్థినీలకు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. అరక్షిత లైంగిక పద్ధతుల వల్ల ఈ వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సలీమ్, ల్యాబ్ టెక్నీషియన్ సుకుమార్, ఎన్‌జీవో జ్యోతి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ప్రచారం

కేసీఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఏ కమిషనర్ డా మహమ్మద్ అమీర్


ఓటును అభ్యర్థిస్తున్న మహమ్మద్ అమీర్

నవతెలంగాణ-జూలపల్లి : బీఆర్ఎస్ పార్టీని, మనోహర్‌రెడ్డి లను మూడోసారి గెలిపించాలని జూలపల్లి మండలంలో ఆర్టీఏ కమిషనర్ డాక్టర్ మహమ్మద్ అమీర్ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన అనేక సంక్షేమ పథకాల గురించి వివరించి ఓటర్లను ఓటు అభ్యర్థించారు. సంక్షేమ పథకాల్లో దేశంలో ఆగ్రస్థానంలో ఉందని అన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దండే వెంకటేశం,బింగి రాజు, సంకెళ్ల లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పోలగాని సతీష్‌లు పాల్గొన్నారు.

వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నందునే పార్టీకి రాజీనామా

బీఆర్ఎస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు రంగు రవి


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ: బీఆర్ఎస్ పార్టీలో వెంకట్రావు పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తే కాంగ్రెస్ పార్టీకి కోవర్టను అంటూ ప్రచారం చేశారని అందుకే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరానని బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రంగు రవి అన్నారు. గురువారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బుర్ర ముత్యాలు గౌడ్ నాపై సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు ప్రచారం చేయిస్తున్నారని విమర్శిం చారు. గత 2018 ఎన్నికల్లో తాను బీఆర్ఎస్ పార్టీకి స్వచ్ఛందంగా పని చేస్తే బుర్ర ముత్యాలు గౌడ్ మాత్రం కాంగ్రెస్ పార్టీకి పని చేశారని,అందుకే బీఆర్ఎస్ పార్టీ అతనిని సస్పెండ్ చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాట్ల సదానందం,బెల్లంకొండ విజేందర్ రెడ్డి,బత్తిని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్ బాబు గెలుపుకోసం పూజలు


పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-మంథని : మంథని ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విజయాన్ని సాధించాలని మహారాష్ట్రలోని ముంబాయి నగరంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ సిద్ధి వినాయక, హాజీ బాబా దర్గా ఆలయంలో మంథని కాంగ్రెస్ పార్టీ నేతలు కొండ శంకర్,బూడిద మల్లేష్,అజీమ్ ఖాన్, కిషన్ నాయక్, ఇనుముల సతీష్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


పూజలు నిర్వహిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ముత్తారం: మంథని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిల్ల శ్రీధర్‌బాబు భారీ మెజార్టీటతో గెలుపొందాలని ఇల్లంతకుంటలోని ప్రసిద్ధి గాంచిన శ్రీరాముల వారి ఆలయంలో ముత్తారం కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ నాగినేని జగన్మోహన్ రావు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ముత్తారం మాజీ ఎంపీటీసీ మాల్యాల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బోల్నేని బుచ్చంరావు, కోల విజయ్, బాలసాని రాజ్ కుమార్ తదితరులున్నారు.

కాంగ్రెస్ శ్రేణుల గడపగడపకు ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నవతెలంగాణ - ముత్తారం : ముత్తారం మండల కేంద్రంలో సర్పంచ్ తూటి రజిత రఫీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్మోహన్‌రావుతో కలిసి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టిన ఆరు గ్యారంటీలపై ప్రజలకు వివరించారు. చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. మంథని అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఈ సారి భారీ మెజారిటీ అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటిపాముల వకులారాణి వంకర్, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జీ కోల విజయ్, నాయకులు బోల్నేని బుచ్చం రావు, వెల్మరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

ఎన్టీపీసీ కార్మికులకు ఓటు హక్కుపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా

నవతెలంగాణ-గోదావరిఖని: రామగుండం నియోజకవర్గ పరిధిలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్వో) అరుణశ్రీ ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో రామగుండం ఎన్టీపీసీ కార్మికులకు ఓటు అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సాధారణ పరీక్షలు రాజేష్ సింగ్ రాణా మాట్లాడుతూ నవంబర్ 30 ఎన్నికల పోలింగ్ తేదీ అని, ప్రతి ఒక్క కార్మికుడు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. అనంతరం రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ మాట్లాడుతూ గత ఎన్నికలలో రామగుండం నియోజకవర్గం రాష్ట్ర స్థాయిలో తక్కువగా 71% పోలింగ్ నమోదు అయిందని, ముఖ్యంగా ఎన్టీపీసీ పోలింగ్ కేంద్రంలో తక్కువగా ఓటర్లు తమ ఓటర్లు వినియోగించుకున్నారని తెలిపారు. ఈసారి ఎన్నికల్లో ఎన్టీపీసీ పోలింగ్ కేంద్రాల యందు ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. కళాజాత బృందం కళాకారులచే ఓటు ప్రాధాన్యత గురించి కళాకారులు గేయ, ఆట, పాటలతో కార్మికులను చైతన్యపరిచారు. కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రామగుండం మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్, ఎన్టీపీసీ మేనేజర్ హెచ్ఆర్, స్వీప్ జిల్లా నోడల్ అధికారి రావూఫ్ ఖాన్, కళాజాత బృందం కళాకారులు, ఎన్టీపీసీ కార్మికులు పాల్గొన్నారు.

ఈవీఎం యంత్రాల కమిషనింగ్


ఈవీఎం యంత్రాల కమిషనింగ్ కార్యక్రమం

నవతెలంగాణ-గోదావరిఖని: రామగుండం నియోజకవర్గ పరిధిలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఆధ్వర్యంలో నామినేషన్ అభ్యర్థులు, వారి పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో గురువారం రోజున ఈవీఎం యంత్రాల కమిషనింగ్ కార్యక్రమం నిర్వహించారు. నవంబర్ 30న జరగబోయే పోలింగ్‌కి సంబంధించి ఈవీఎం యంత్రాల యొక్క మూడు విభాగాలు బీయూ, సీయూ, వీవీప్యాట్‌లను అమర్చుట, అనుసంధానం చేయుట, మాక్ పోలింగ్, అనంతరం స్విచ్ ఆఫ్, ఆన్ చేయడం తదితర ముఖ్యమైన కమిషనింగ్ ప్రక్రియ మొత్తాన్ని ఈసీఐఎల్ ఇంజనీర్లు, మాస్టర్ ట్రైనర్స్ ఆధ్వర్యంలో వీడియో ప్రొజెక్టర్ ద్వారా ప్రత్యక్షంగా వీక్షిస్తూ, వివరిస్తూ కమిషనింగ్ కార్యక్రమం గురించి వివరించారు. కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ, ఈవీఎం యంత్రాల నోడల్ అధికారి రామ్మోహన్ రావు, ఏఆర్వో కుమారస్వామి, మాస్టర్ ట్రైనర్స్, ఈసీఐఎల్ ఇంజనీర్‌లు, సంబంధిత అధికారులు, సెక్టార్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

ఓట్ల కోసం వచ్చే పార్టీలను నిలదీయండి

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు గుజ్జుల సత్యనారాయణ రెడ్డి



మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు గుజ్జుల సత్యనారాయణ రెడ్డి

నవతెలంగాణ-గోదావరిఖని : ఓట్ల కోసం వచ్చే దోపిడి పాలకవర్గ పార్టీలను నిలదీయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు గుజ్జుల సత్యనారాయణ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్టీపీసీలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయం లో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో మన రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా నిలబడ్డ నాయకులను కార్మిక రంగ సమస్యలపైన నిలదీయాలని పిలుపునిచ్చారు. పాలక పార్టీలు కార్మిక రంగంపైన ఉక్కు పాదాన్ని మోపుతూ హక్కులను రాస్తున్నారని అన్నారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తానన్న హామీని బీఆర్ఎస్ ప్రభుత్వం మరిచిపోయిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మార్త రామన్న, గొల్లపల్లి చంద్రన్న, ఆడేపు శంకర్, గుమ్మడి వెంకన్న, తూళ్ల శంకర్, శ్రీనివాస్, కలువల రాయమల్లు, లక్ష్మి, పెండ్యాల రమేష్, తదితరులున్నారు.

డిసెంబర్ 4న జరిగే ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్


023.11 పెద్దపల్లి 2 ఛలో ఢిల్లీ కరపత్రాల విడుదల

నవతెలంగాణ- పెద్దపల్లి : రాజ్యాంగం రిజర్వేషన్ల పరిరక్షణపై డిసెంబరు 4న జరిగే ఛలో ఢిల్లీని జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్ పిలుపునిచ్చారు. గురువారం పాలకుర్తి మండలంలోని బసంతనగర్‌లో ఛలో ఢిల్లీ కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ, దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపైన దాడులు, అత్యాచారాలు, హత్యలు, విపరీతంగా పెరిపోయాయన్నారు. దేశ ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉంది రాజ్యాంగ రక్షణలో భాగంగా కోటి సంతకాలతో దళితుల సమస్యలపైన డిసెంబర్ 4వ తేదీన రాష్ట్రపతికి మెమోరాండం ఇవ్వడం జరుగుతుందని, రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, సామాజిక న్యాయం, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని దేశవ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేయాలని పిలుపునిచ్చారు.


బాలికలు అన్ని రంగాలల్లో ముందుండాలి



మాట్లాడుతున్న మహిళ సాధికారిత కేంద్రం కో- ఆర్డినేటర్ దయా అరుణ

నవతెలంగాణ -సుల్తానాబాద్ రూరల్ : సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్లో మహిళ సాధికారిత కేంద్రం అధ్వర్యంలో బాలికలు అవగాహన సదస్సు నిర్వహించి బాలల హక్కుల గురుంచి, హెల్ప్ లైన్ నంబర్స్ 1098 వంటివాటిని పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జీసీడీవో కవిత, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బిక్షం, మహిళ సాధికారిత కేంద్రంకో- ఆర్డినేటర్ దయా అరుణ,తదితరులు పాల్గొన్నారు.

మాదిగ లాయర్ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక



నియమితులైన అధ్యక్ష, కార్యదర్శులు జూపాక వెంకటేశ్వర్లు, పెరిక మనోహర్

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్: మాదిగ లాయర్ ఫెడరేషన్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జూపాక వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా ఆసంపల్లి రవికుమార్, దూడ పాక లింగస్వామి, గజ్జల ప్రసన్న, రామగిరి విక్రమ్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా పెరక మనోహర్, సంయుక్త కార్యదర్శులుగా కాంపెల్లి లక్ష్మీనారాయణ, ఇరుగురాల సంతోష్, ఎల్కతురి శోభారాణి, మిడిదొడ్డి వరలక్ష్మి, ఈదునూరి జానకి, కోశాధికారిగా పులిపాక ప్రవీణ్ కుమార్‌లు ఎన్నికయ్యారు.

బక్కరావుపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచులు

నవతెలంగాణ-మంథని : మంథని ముత్తారం మండలం ఓడేడు గ్రామ సర్పంచ్ బక్కరావుపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని మంథని ముత్తారం మండల సర్పంచ్ లు బడికల నరసయ్య, నగేష్, పర్స శ్రీనివాస్‌లు అన్నారు. గురువారం మంథని ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన సర్పంచులపై దాడి చేయడం సరికాదన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో సర్పంచులు తమ ఆస్తులను అమ్ముకొని గ్రామాభివృద్ధికి తోడ్పడ్డామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సర్పంచులకు అన్యాయం జరుగుతుందనే తాము బీఆర్ఎస్ నుంచి బయటికి వచ్చామన్నారు. బక్కరావుపై దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోతారం కాంగ్రెస్ నాయకులు సదానందం,చిన్నఓదాల మాజీ సర్పంచ్ రాజయ్యలు ఉన్నారు.

నవతెలంగాణ
7
కరీంనగర్
శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి



ఓటు వేస్తున్న వృద్ధుడితో మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ - మానకొండూర్

అసెంబ్లీ ఎన్నికలలో ఈ నెల 30న పోలింగ్‌న ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. గురువారం మానకొండూర్ నియోజకవర్గంలో నిర్వహించిన హోం ఓటింగ్‌ను ఆమె పరిశీలించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల సంఘం వివిధ కార్యక్రమాలకు రూపకల్పన చేసిందన్నారు. అందులో భాగంగా 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, 40శాతం కన్న ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు వారి పోలింగ్ కేంద్రాల వరకు వెళ్లి ఓటు వేయాల్సిన అవసరం లేకుండా, వారి ఇంటివద్దకే ఎన్నికల అధికారులు వచ్చి వారి ఓటును తీసుకునే సౌలభ్యాన్ని కల్పించిందని చెప్పారు. పోలింగ్ రోజు ఇతర వికలాంగులు, వృద్ధుల కోసం వీల్‌చైర్లను, ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నట్టు చెప్పారు. మనం మనఓటును సంపూర్ణంగా సద్వినియోగం చేసుకునేందుకు ఎన్నికల సంఘం చేస్తున్న ఏర్పాట్లను గమనించి, ఓటుహక్కు కలిగిన ప్రతిఒక్కరు వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం ఎరడపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు నాగుల తిరుపతి (63) హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోగా వారి ఇంటి వద్దకు ఎన్నికల సిబ్బందితో కలిసి స్వయంగా వెళ్లి జిల్లాఎన్నికల అధికారి హెూంఓటింగ్ ఏవిధంగా చేయాలనే విషయాన్ని వివరించడంతో పాటు, ఓటు ప్రాధాన్యాన్ని వారికి, వారి కుటుంబ సభ్యులకు వివరించారు.

దత్తతకు మహిళా శిశు సంక్షేమ శాఖ కృషి

జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి



మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి

నవతెలంగాణ - కరీంనగర్ : చట్టప్రకారం పిల్లలను దత్తత తీసుకునేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ కృషిచేస్తుందని కరీంనగర్ జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి అన్నారు. గురువారం కరీంనగర్‌లోని క్రిస్టియన్ కాలనీలో గల శిశు గృహంలో దత్తత తీసుకున్న, దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న తల్లిదండ్రులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి పాల్గొని దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న తల్లిదండ్రులు ఓపికగా ఉండి పిల్లలను చట్ట ప్రకారం పొందాలని, దాని కోసం మహిళా శిశు సంక్షేమ శాఖ కృషి చేస్తుందని అన్నారు. దత్తత పొందిన తల్లిదండ్రులు పిల్లలను ప్రేమతో పెంచుకోవాలని అన్నారు. దత్తత కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు వయస్సు, ఆరోగ్యం తదితర అంశాల పత్రాలతో ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేయాలని అన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితిని బట్టి 2 నుంచి 3 సంవత్సరాల వరకు పిల్లలు వస్తారని అన్నారు. కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ ధనలక్ష్మి, డీసీపీఓ శాంత, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్, బాలల పరిరక్షణ విభాగం పీఓఎన్ఐసీ తిరుపతి, ఎల్ సీపీఓ రాజు, శిశుగృహ మేనేజర్ తేజస్విని, సఖీ లక్ష్మి, సోషల్ వర్కర్ రమేష్, రాజేష్, బాల సదనం సూపరింటెండెంట్ సంతోషి, కీర్తి, స్వప్న, రమ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టీం పుష్పలత, ప్రియాంక, పిల్లల గృహాల నిర్వాహకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డబ్బులు పంచే కార్యక్రమం అడ్డుకోవాలి

సోహాన్ సింగ్

నవతెలంగాణ - కరీంనగర్ : అసెంబ్లీ ఎన్నికలలో మహిళా సంఘాల ద్వారా డబ్బులు పంచే కార్యక్రమానికి అడ్డుకోవాలని 49వ డివిజన్ కార్పొరేటర్ సోహాన్ సింగ్ కమల్జిత్ కౌర్ కోరారు. కరీంనగర్ నగరంలో నిష్పక్షపాతంగా ఎలక్షన్లు జరగాలన్నారు. రాజకీయ పార్టీలు (నాయకులు) విద్యార్థులకు, యువతకు మద్యానికి బానిస చేసి వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. పేదవారికి, మధ్య తరగతి ప్రజలకు డబ్బు ద్వారా, మద్యం ద్వారా, ప్రలోభాలు పెట్టి వారి పేదరికానికి ఆసరాగా తీసుకొని ఓట్లు వేయించుకోవాలని భావిస్తున్నారని తెలిపారు. మా డివిజన్‌కి చెందిన కొంతమంది పేద మహిళలు మాకు ఫోన్ చేసి ఎలక్షన్‌లో రావాల్సిన డబ్బులు ఇంకా పంచలేదని అడుగుతున్నారు, అన్ని డివిజన్‌లో మహిళా సంఘాలకు డబ్బులు వచ్చేసాయని మన డివిజన్ మహిళా సంఘాలకు ఇంకా రాలేదని ప్రశ్నిస్తున్నారని తెలిపారు. డబ్బులు పంచే పార్టీ క్యాండిడేట్‌పై, నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ - కరీంనగర్ : నగరంలోని పద్మనాయక కల్యాణ మండపంలో తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం మాట్లాడుతూ తెలంగాణ కోసం ఉద్యమంలో పాల్గొనని వ్యక్తులు అధికారం అనుభవిస్తున్నారని ఆరోపించారు. 2008 నుంచి 2014 వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలను ఏకం చేసి ప్రజాసంఘాల జేఏసీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ వచ్చేంత వరకు ఉద్యమం కొనసాగించినట్లు పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకులతో సైతం తెలంగాణ కోసం లేఖలు రాయించినట్లు చెప్పారు. కొందరు తెలంగాణ ద్రోహులు నేడు అసలైన తెలంగాణ వాదులమని మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఇచ్చింది ముమ్మాటికి సోనియ అని అన్నారు. ఇటీవల తలపెట్టిన సభను అడ్డుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలు తిరిగిన ఎక్కడ అరెస్టు చేయలేదని కరీంనగర్ జిల్లాలో మాత్రమే అరెస్టు చేశారని అన్నారు. 33 శాతం మహిళా రిజర్వేషన్లు ఎవరి వాటా ఎంత అనేది కేంద్రం స్పష్టం చేయలేదని విమర్శించారు. జనాభా ప్రతివరికైన రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు 52శాతం, ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 10శాతం, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్ నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఓటేయాలని కోరారు. సమ్మేళనంలో ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ పురమల్ల శ్రీనివాస్, సముద్రాల అజయ్, గజ్జల ఆనందరావు, ఆవారులత, మంజుల, కొండ స్వరూప, నాయకులు పాల్గొన్నారు.

సైన్స్ పట్ల విద్యార్థులకు అవగాహన ఉండాలి

అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి.నరెందర్‌రెడ్డి



అంతరిక్ష వీక్షణలో అల్ఫోర్స్ విద్యార్థులు

నవతెలంగాణ - రామడుగు

సైన్స్ పట్ల విద్యార్థులకు అవగాహన ఉండాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి.నరెందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గోపాలరావుపేట అల్ఫోర్స్ స్కూల్లో విద్యార్థులకు అంతరిక్ష వీక్షణ అత్యాధునిక టెలిస్కోప్ ద్వారా ఖగోళ శాస్త్రవేత్త పర్యవేక్షణలో వీక్షించారు. కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా చందమామ, ఇతర గ్రహాలను చూసారు. అదేవిధంగా చంద్రయాన్ 3 అడుగుపెట్టిన ప్రదేశాన్ని టెలిస్కోప్ ద్వారా వీక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిద్ధార్థ పాఠశాలలో క్విజ్ పోటీలు

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్‌లోని సిద్ధార్థ విద్యాసంస్థలలో పాఠశాల చైర్మెన్ కీర్తిశేషులు దాసరి నరసింహారెడ్డి జ్ఞాపకార్థం ఉమ్మడి జిల్లాల స్థాయిలో (కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల రాజన్న జిల్లాలు) ఇంటర్ స్కూల్ క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నామని అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనడానికి ఉమ్మడి జిల్లాలోని వివిధ పాఠశాలల 8, 9, 10వ తరగతి విద్యార్థులు అర్హులని చెప్పారు. క్విజ్ పోటీకి ఒక పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థుల చొప్పున ఎన్ని గ్రూపులైన పంపించవచ్చు అని, రెండు విధాలుగా పోటీ ఉంటుందన్నారు. . మొదటి విభాగం (ప్రిలిమినరీ)లో ఈ గ్రూపుల విద్యార్థులకు ఈ నెల 26న భగత్‌నగర్‌లోని సిద్ధార్థ పాఠశాలలో ఉదయం 9 గంటలకు రాత పరీక్ష ఉంటుందని తెలిపారు. ఇందులో ఉత్తమ ప్రతిభను కనబరిచిన 8 గ్రూపులను ఎంపిక చేసి డిసెంబర్ 2న ఫైనల్ రౌండ్ ఉంటుందన్నారు. ఈ క్విజ్ పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన గ్రూప్ వారికి రూ.7,001, రెండో స్థానం వారికి రూ.5,001, మూడో స్థానం వారికి రూ.3,001 నగదు బహుమతి ఇస్తామని తెలిపారు. క్విజ్ పోటీలో 8, 9, 10వ తరగతి సాంఘీక శాస్త్రంలోని అంశాలతో పాటు కరెంట్ అఫైర్స్, ఇండియన్ హిస్టరీ, జాగ్రఫీ, క్రీడలు, అబ్రివేషన్స్, జనరల్ నాలెడ్జ్ లాంటి అంశాలపై ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. సమాచారం కోసం 9290569083 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

చల్మెడ ఆస్పత్రిలో మహిళా మృతి

వైద్యుల నిర్లక్ష్యం వల్లేనని బంధువుల ఆరోపణ

నవతెలంగాణ - కరీంనగర్

కిడ్నీలో రాళ్ల తొలగింపు ఆపరేషన్ చేస్తుండగా మహిళ మృతి చెందిన సంఘటన కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ చల్మెడ ఆస్పత్రిలో చోటుచేసుకుంది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రామారావుపల్లికి చెందిన మేకల కోమల (33) కొన్ని రోజులుగా కిడ్నీలో రాళ్లతో ఇబ్బంది పడుతున్నారు. చికిత్స కోసం మంగళవారం చల్మెడ ఆస్పత్రిలో చేరారు. బుధవారం ఆపరేషన్ చేసేందుకు ఉదయం 10గంటలకు ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లి 12 గంటలకు గుండెపోటు వచ్చి కోమల మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే కోమల మృతిచెందినట్లు బంధువులు ఆరోపించారు. వైద్యం కోసం వస్తే అనుభవం లేని వైద్యులతో ఆపరేషన్ చేసి ప్రాణాలు తీస్తారా అంటూ ఆస్పత్రి సిబ్బందితో బంధువులు వాగ్వాదానికి దిగారు. మృతురాలికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు మానేరు విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ - కరీంనగర్

హైదరాబాద్‌లో ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు జరుగనున్న 67వ రాష్ట్ర స్థాయి పాఠశాలల అండర్ 14 బాల బాలికల స్విమ్మింగ్ పోటీలకు కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల పీఈటీ సిలివేరి మహేందర్ తెలిపారు. బుధవారం కరీంనగర్‌లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీల్లో రాణించిన రమీజ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా రమీజ్‌కు గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి అభినందించారు. రాష్ట్ర పోటీల్లో పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. అలాగే మానేరు విద్యాసంస్థల చైర్మెన్ కడారి అనంతరెడ్డి, ప్రిన్సిపాల్ సరితారెడ్డి, పీఈటీలు మహేందర్, జహేద, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మెన్ మోహసిన్ అహ్మద్ ఖాన్ బీఆర్ఎస్ పార్టీకి గురువారం రాజీనామా చేశారు. ఖాజీపూర్ గ్రామంలోని 54 ఎకరాల వక్ఫ్ బోర్డు భూములు కబ్జా, రేకుర్తి గ్రామంలో పేద ముస్లింల 35 ఇండ్లను బుల్‌డోజర్ల ద్వారా ధ్వంసం చేయడం, వారిపై పోలీస్ కేసులు, 15 సంవత్సరాలుగా కరీంనగర్‌లో ముస్లింలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఇందుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని తెలిపారు.

ఓటర్ స్లిప్‌ల పంపిణీ..



నవతెలంగాణ - భగత్‌నగర్

నగరంలోని మంకమ్మతోటలో గురువారం డోర్ టు డోర్ ఓటర్ స్లిప్‌లను సిబ్బంది పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. పలువురికి ఓటర్ స్లిప్‌ను అందజేశారు.

ప్రాణం ఉన్నంతవరకు ప్రజలకు సేవ చేస్తా

బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్



మంగళారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

నవతెలంగాణ - రామడుగు

ప్రాణం ఉన్నంతవరకు చొప్పదండి నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని వెలిచాల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ మట్టిలో పుట్టిన బిడ్డను ఈ మట్టిలోనే కలిసిపోతానని అన్నారు. స్థానిక బిడ్డనైన తనను ఆశీర్వదిస్తే చొప్పదండి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. గతంలో స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయారని.. ఎన్నికల ముందు వచ్చి తర్వాత వెళ్లిపోయే నాయకులకు ఈ ప్రాంతం మీద మమకారం ఉండదన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందజేస్తున్నానని చెప్పారు. మహానటి సావిత్రి, కమలాసన్ వలె నటిస్తున్న బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులను చూసి మోసపోవద్దని, మోసపోతె గోసపడుతామన్నారు. అందరికీ అందుబాటులో ఉంటున్న. ఏ ఆపద వచ్చినా తాను అండగా నిలుస్తానని తెలిపారు. 60ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఏమీ చేయలేకపోయిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కళ్యాణలక్ష్మీ, 24గంటల కరెంటు, రైతు బంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్లు ఎందుకు లేవో ఆ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద హనుమాన్ దేవాలయం కొండగట్టులో రూపుదిద్దబోతుందని తెలిపారు. తెలంగాణలో నవంబర్ 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందన్నారు. స్థానికుడైన నన్ను ఆశీర్వదించి, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాగా ప్రచారానికి గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, రామడుగు సింగిల్విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు, ఎంపీపీ కలిగేటి కవితాలక్ష్మణ్, మాజీ జెడ్పీటీసి వీర్ల కవితావెంకటేశ్వరరావు, జెడ్పీ కో అప్షన్ సభ్యుడు శుక్రొద్దిన్, పార్టీ అధ్యక్షుడు గంట్ల జితెందర్‌రెడ్డి, నాయకులు వీర్ల రవీందర్‌రావు, వీర్ల సంజీవ్‌రావు, ఉప సర్పంచు పూదరి వెంకటేష్, ఆరెపల్లి ప్రశాంత్, చెమ్మల్ల మహేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్

కాంగ్రెస్‌లోకి పొన్నగంటి మల్లయ్య

కండువా కప్పి ఆహ్వానించిన రేవంత్‌రెడ్డి



మల్లయ్యకు కాంగ్రెస్ కండువా కప్పుతున్న రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ - జమ్మికుంట

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, జమ్మికుంట మాజీ సర్పంచ్, కౌన్సిలర్ పొన్నగంటి మల్లయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం జమ్మికుంటలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి మల్లయ్యను పార్టీలోకి ఆహ్వానించారు. కొంతకాలం నుండి ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో తనకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ, పార్టీకి అంటి అంటున్నట్లు ఉంటున్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే ఉండేటట్లుగా కౌశిక్‌రెడ్డి 15రోజుల క్రితం మాట్లాడినట్లు సమాచారం. ఈ ప్రాంతంలో బీసీ నేతగా, మున్నూరు కాపు నేతగా పట్టున్న నాయకుడు మల్లయ్య. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, మంత్రి గంగులకు అత్యంత విధేయులుగా ఉన్నాడు. వినోద్ కుమార్ కూడా అన్నింటికి నేనున్నానంటూ నచ్చచెప్పారు. పార్టీ మారడు అని అందరూ అనుకున్న సమయంలో రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో జమ్మికుంటలో పెద్ద చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. పాడి కౌశిక్‌రెడ్డికి టికెట్టు ప్రకటించడంతో, బోయినపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రభుత్వం వచ్చాక రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవి ఇస్తామని మల్లయ్యకు కేటీఆర్ హామీ ఇచ్చినట్లు సమాచారం. హుజరాబాద్ నియోజకవర్గం నుండి ఇంకా చాలామంది నాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు చర్చ జరుగుతోంది.

ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి..

కాంగ్రెస్ పార్టీ చొప్పదండి అభ్యర్థి మేడిపల్లి సత్యం



మాట్లాడుతున్న మేడిపల్లి సత్యం

నవతెలంగాణ - చొప్పదండి

చొప్పదండి ఎమ్మెల్యేగా ఒకసారి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం కోరారు. మండలంలోని భూపాలపట్నం, వెదురు గట్ట గ్రామాలలో గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. నవంబర్ 30న చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నారెడ్డి, వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి, మునిగాల సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్, మాజీ ఎంపీపీ



నవతెలంగాణ - చొప్పదండి

చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడి గురువారం కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో చేరారు. వారికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొంతకాలంగా అసంతృప్తితో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. నవంబర్ 30 తర్వాత చొప్పదండి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేయడం ఖాయమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో వీరితోపాటు రైతు సమన్వయ సమితి చొప్పదండి పట్టణ అధ్యక్షుడు గుర్రం హనుమంతరెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ ముద్దం మల్లేశం, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పిట్టల వెంకటేష్, తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు గుర్రం హనుమంతరెడ్డి, శేఖర్, మధుసూదన్‌తో పాటు వందమంది చేరారు.


స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఏసీపీ తాండ్ర కరుణాకర్‌రావు - కేంద్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్



నవతెలంగాణ - రామడుగు

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏసీపీ తాండ్ర కరుణాకర్‌రావు అన్నారు. మండలంలోని గోపాలరావుపేట గ్రామంలో స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ 80మంది పోలీసు, కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు కేంద్ర సాయుధ బలగాలు జిల్లా అధికారులతో కలిసి పనిచేస్తాయని చెప్పారు. ఎన్నికల నియమావళి, ఉల్లంఘనలు, 100 డయల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి-విజిల్ యాప్‌లపై అవగాహన కల్పించామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరికలు జారీ చేశామన్నారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ విపిన్‌సింగ్, అభయ్ సింగ్, సీఐ గోపతి రవీందర్, ఎస్సైలు ఉపేంద్ర చారి, తోట తిరుపతి, అభిలాష్ పాల్గొన్నారు.



గుంతలతో ప్రమాదకరంగా ఉన్న రోడ్డు..



నవతెలంగాణ - కరీంనగర్ రూరల్

మండలంలోని దుర్శేడ్- చేగుర్తికి వెళ్లే రోడ్డు గుంతలతో ప్రమాదకరంగా ఉంది. నిత్యం ప్రయాణించే గ్రామస్తులకు ఇబ్బందికరంగా రోడ్డు ఉంది. రోడ్లను బాగు చేయాలని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.



తెలంగాణ ప్రజల ఆత్మబంధువు సీఎం కేసీఆర్ : రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ



మాట్లాడుతున్న హెూంమంత్రి మహమూద్ అలీ

నవతెలంగాణ - గంగాధర : సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆత్మబంధువుగా నిలిచారని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. గంగాధర మండలం బూర్గుపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ముస్లీం మైనారిటీల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లీంల పవిత్ర పండుగ రంజాన్‌ను అధికారికంగా జరుపుకుంటున్నట్టు చెప్పారు. ముస్లింల ఆర్థిక అభివృద్ధికి సీఎం కేసీఆర్ తోడ్పాటును అందిస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రంజాన్ తోఫా, ఇమామ్లకు మౌసములకు గౌరవ వేతనాలు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. మైనార్టీల పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక మైనారిటీ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఆడబిడ్డ పెండ్లికి షాదీ ముబారక్ పథకం ద్వారా లక్షా116 రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. గురుకుల విద్యార్థుల కోసం ఒక్కో విద్యార్థిపై సంవత్సరానికి 1,25,000 రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే, చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.